విశాలాంధ్ర
విశాఖపట్నం
సోమవారం 22, డిసెంబర్ 2025

పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించిన డా. రాధారాణి

విశాలాంధ్ర - పీఎం పాలెం: మధురవాడ ప్రాంతంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని ఆదివారం ఆరు జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.రాధారాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారులకు పోలియో చుక్కలు వేసే ప్రక్రియను పర్యవేక్షించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ దీపికా దేవి, విస్తరణాధికారి పరమేశ్వరరావు, టీబీ సూపర్ వైజర్ వి.వీరబ్రహ్మం, డిప్యూటీ డెమో బేగం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఆనందపురం: వైసీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు భీమిలి నియోజకవర్గం ఆనందపురంలో ఘనంగా నిర్వహించారు. ఆనందపురం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, వైసీపీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)

తన కుమార్తె సిరిసహస్రతో కలిసి కేక్ కట్ చేసి జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదల పక్షపాతి, సంక్షేమ పాలనకు ప్రతీక అయిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో జగనన్న నాయకత్వంలో వైసీపీని మరింత బలోపేతం చేసి ప్రజల మన్ననలు పొందేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు షినగం దామోదర్, కోరాడ ముసలి నాయుడు, వైస్ ఎంపీపీ పాండ్రంగి శ్రీను, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి చందక అప్పలస్వామి (స్వామి), మండల కార్యదర్శి శనగం రామారావు, కలిమి గంగరాజు, చందక లక్ష్మి బంక శ్రీను, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బొని అప్పలనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రౌతు శ్రీను, నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు రౌతు చిన్న శ్రీను, వాణిజ్య విభాగం అధ్యక్షులు మేడిశెట్టి రాంజీ, బలి రెడ్డి మహేష్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్యూనిజం అజేయం

విశాలాంధ్ర - మధురవాడ: భారత దేశ స్వాతంత్ర పోరాటంలోనూ, స్వాతంత్ర్యానంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 1925 డిసెంబరు 26న పుట్టిన సీపీఐకి శత వసంతాలు నిండుతున్నాయని కమ్యూనిజం అజేయమైనదని, అజరామరమైనదని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యుడు మరుపిళ్ల పైడిరాజు తెలిపారు. పార్టీ శత వార్షికోత్సవాలు సందర్భంగా ఆదివారం జీవీఎంసీ 7వ వార్డు మధురవాడ ప్రాంతం మల్లయ్యపాలెంలో సీనియర్ పార్టీ సభ్యుడు కామ్రేడ్ కొల్లి మేఘూరావు పార్టీ పతకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పైడిరాజు మాట్లాడుతూ దేశ ప్రజలతోపాటు సీపీఐ ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సంపాదించుకున్న స్వాతంత్ర్యం తెల్ల దొరలు నుండి నల్ల దొరలు చేతుల్లోకి వెళ్లిందని మన దేశ స్వాతంత్ర పోరాటంలో ఏమాత్రం సంబంధం లేని బీజేపీ దేశ ప్రజలను మత ప్రాతిపదికన విభజిస్తూ పాలన సాగిస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి ఆ పథకాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని, కేంద్రం బీజేపీ ప్రభుత్వం ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. డిసెంబరు 26న విశాఖలో సీపీఐ ప్రజా ప్రదర్శన, సీపీఐ శత వార్షికోత్సవాలు సందర్భంగా డిసెంబరు 26 శుక్రవారం ఉదయం 10 గంటలకు విశాఖలో సరస్వతీ పార్కు నుండి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా ప్రదర్శనలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఎండి బేగం, మధురవాడ పార్టీ కార్యదర్శి వి.సత్యనారా యణ, పార్టీ సభ్యులు కె.జగ్గా స్వామి, ఎంఎస్ పాత్రుడు, వానపల్లి అప్పలరాజు, నరసింగారావు, కొల్లి రాములమ్మ, నూలు ఆదినారాయణ, ఎండి చాంద్ తదితరులు పాల్గొన్నారు.

గాజువాక: సీపీఐ శత వార్షికోత్సవాలు ముగింపు సందర్భంగా పెద గంట్యాడ పోతిన సన్యాసి రావు భవన్ వద్ద సీపీఐ జెండాను సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి, సీపీఐ ఫ్లోర్ లీడర్ ఏ.జె.స్టాలిన్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన సీపీఐ పోరాటాలు చేసి శత వార్షికోత్సవాలను జరుపుకుంటుందని అన్నారు. సీపీఐ వందేళ్ల వేడుకలను దేశంలోని 29 రాష్ట్రాలలో ఎంతో ఉత్సాహంగా ప్రజలందరూ జరుపుకుంటున్నారని అన్నారు. శ్రామిక వర్గ హక్కులతో పాటు ప్రజల మౌళిక హక్కుల పరిష్కారం కోసం నిరంతరం పోరు సాగిస్తోందని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఈ వేడుకల్లో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యురాలు కె.వనజాక్షి, నాయకులు ఎల్లేటి శ్రీనివాస్, పి.దుర్గారావు, అప్పారి విష్ణు మూర్తి, తాండ్ర కనక రాజు, కె.పోతయ్య, మాధవరావు, పల్లేటి పోలయ్య, పిల్లా పద్మ పాల్గొన్నారు.

మాజీ మార్కెట్ డైరెక్టర్ శ్రీను ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - ఆనందపురం: మాజీ మార్కెట్ డైరెక్టర్ శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఆనందపురం మండలం బూత్ కన్వీనర్, మాజీ భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రౌతు శ్రీను ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బర్త్ డేని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణీ భోజనాలు అందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భీమిలి విద్యార్థి విభాగం అధ్యక్షులు రౌతు శ్రీను, సర్పంచ్ లంక రాంబాబు, ఎంపీటీసీ పల్లా రమణ, మాజీ ఎంపీటీసీ కోరాడ వెంకట రమణారావు, రౌతు ఈశ్వరరావు, గురజాన శ్రీను, పాలవలస రమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రహదారి మరమ్మతులకు గురవకుండా చూడాలి

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతవాసులు సింధియా మీదుగా నగరంలోకి వెళ్లే మార్గం మూతపడడంతో ములగాడ నుండి శ్రవణ్ షిప్పింగ్ మార్గం ద్వారా ప్రయాణాలు సాగించే పరిస్థితి నెలకొంది. అయితే కొన్ని నెలలుగా ఈ మార్గం గుంతలమయంతో ప్రమాదకరంగా మారిందని పలుమార్లు పోర్టు, శ్రావణ్ షిప్పింగ్, అధికారులు ప్రజాప్రతినిధులకు మార్గం మరమ్మతులు చేయాలని కోరిన తాత్కాలిక మరమ్మతులు చేపట్టి వదిలేశారు. అయితే ఎట్టకేలకు శాశ్వత రోడ్డు నిర్మాణం చేపట్టడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ మార్గం వెంబడి భారీ వాహనాలకు అనుమతి ఇవ్వకుండా ఉంటే కొన్నాళ్లు ఈ మార్గం బాగుంటుందని కోరుకుంటున్నారు. పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జై గణేష్ సేవా సంఘం అధ్యక్షులు నర్సింగరావు, కమిటీ సభ్యులకు కోరుకుంటున్నారు.

నైపుణ్యాలతో యువతకు మెరుగైన అవకాశాలు

- జాబ్ మేళాకు విశేష ఆదరణ

విశాలాంధ్ర - విశాఖపట్నం: నైపుణ్యాలు కలిగిన యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని కాన్సెంట్రిక్స్ సంస్థ హెచ్ఆర్ మేనేజర్ శైలేష్ అన్నారు. విశాఖ నగరంలో తొలిసారిగా ట్రి బిజినెస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన నో రెజ్యూమ్ వాక్ ఇన్ ఇంటర్వ్యూ ఉద్యోగాలు ఎంపిక కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. విశాఖ నగరంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏకైక లక్ష్యంతో ఎటువంటి ప్రవేశ రుసుం లేకుండా ఉచితంగా నిర్వహించిన ఈ జాబ్ మేళా భారీ విజయవంతం అయింది. సిరిపురంలోని వుడా చిల్డ్రన్ ఏరీనా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాలో సుమారు 5000 మంది నిరుద్యోగ యువత ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొని మేళాలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు ఒరిస్సా, ఛత్తీస్గఢ్ తదితర రాష్ట్రాలకు చెందిన 60కి పైగా సంస్థలు ఈ నియామక ప్రక్రియలో పాల్గొని యువత నైపుణ్యాలను పరిశీలించి ఉద్యోగ నియామకాలు నిర్వహించారు. సంస్థ నిర్వాహకులు బి.వంశీకృష్ణ, జి.శివ మాట్లాడుతూ విశాఖలో ఉన్న నైపుణ్యాలు కలిగిన యువతను ఉపాధి కల్పించే సంస్థలతో అనుసంధానం చేసే దిశగా తమ సంస్థ తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిందని చెప్పారు విద్యార్థుల నుంచి ఎటువంటి ప్రవేశ రుసుమును తీసుకోకుండా ఆన్లైన్ విధానంలో వారి విద్యార్హతలు నైపుణ్యాలు వంటి వివరాలను సేకరించి వారిని నేరుగా ఉపాధి అవకాశాలను కల్పించే సంస్థలతో అనుసంధానించడం జరిగిందని చెప్పారు. ఇక్కడకు హాజరైన 60కి పైగా సంస్థల హెచ్ఆర్ మేనేజర్లు ప్రత్యక్షంగా యువత నైపుణ్యాలను పరిశీలించారని జాబ్ మేళాలో 500 మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. త్వరలో ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన యువతతో ఒక భారీ సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. విశాఖ యువత నుంచి వచ్చిన స్పందనకు తమకు సంతృప్తి సంతోషం కలిగిందని, వారి క్రమశిక్షణ ఫలితంగా ఈ కార్యక్రమాన్ని ఎంతో సమన్వయంతో విజయవంతం చేశామని అన్నారు.

అక్రమ కట్టడాలపై జాప్యమేల...?

అధికారులపై మండల ప్రత్యేక అధికారి ఆగ్రహం

విశాలాంధ్ర - పద్మనాభం: గత ప్రభుత్వం హయాంలో పేదలందరికీ పక్కా ఇల్లు ఉండాలనే మంచి ఆలోచనతో పేదలందరికీ ఇల్లు అనే మంచి కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్షల మందికి పట్టాలను మంజూరు చేయడం జరిగింది. అయితే అదే అదునుగా చూసుకొని చాలామంది ఆక్రమణదారులు పద్మనాభం మండలం కృష్ణాపురం పంచాయతీలో ఉన్న ప్రభుత్వ లేఔట్‌లో అక్రమ నిర్మాణాలను చేపట్టారు. శనివారం మండల ప్రత్యేక అధికారి జ్ఞానవేణి కృష్ణాపురం ప్రభుత్వ లేఔట్‌ను సందర్శించారు. అయితే కృష్ణాపురం ప్రభుత్వ లేఔట్‌లో చాలావరకు అక్రమ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని సాక్ష్యాలతో సహా స్థానికులు ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. సర్వే నెంబర్ 60-1లో సురాల దుర్గాభవాని పేరుతో గతంలో 54వ నెంబర్ పట్టాను మంజూరు చేయడం జరిగింది. అయితే వాళ్లు రాజకీయ, ధన బలాన్ని ఉపయోగించి అప్పటి రెవిన్యూ అధికారులను మభ్యపెట్టి అదే లేఔట్‌లో 276వ నెంబర్ గల పట్టాను సృష్టించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాన్ని చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా అప్పటి ప్రభుత్వం

గ్రామీణ ప్రాంతాలలో 72 గజాల వరకు ఇంటి నిర్మాణం వరకు అవసరమైన స్థలాన్ని కేటాయించారు. అయితే సురాల దుర్గా భవాని మాత్రం ప్రభుత్వం వారు కృష్ణాపురం పంచాయతీలో వేసిన ప్రభుత్వ లేఔట్‌లో చూపించని 276వ నెంబర్ గల పట్టాను సృష్టించి, 72 గజాలకు బదులుగా సుమారు 100 గజాల వరకు అక్రమ కట్టడం నిర్మించినట్లు ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకొని వెళ్లారు. అంతేకాకుండా గతంలో మండల రెవెన్యూ అధికారులు దృష్టికి ఈ అక్రమ కట్టడాల గురించి తీసుకొని వెళ్ళగా స్పందన కరువైందని, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్)లో ఫిర్యాదు కూడా చేసినట్లు పేర్కొన్నారు. వెంటనే స్పందించిన మండల ప్రత్యేక అధికారి రెవిన్యూ అధికారులను, గృహ నిర్మాణ శాఖ అధికారులను వివరణ అడగగా, వాళ్లు కూడా 276వ నెంబరు గల పట్టా కృష్ణాపురం లేఔట్‌లో అధికారికంగా లేదని, జియో టాగింగ్ కూడా చేయలేదని, అనధికార కట్టడంగా నిర్ధారించడం వలన ప్రభుత్వం నుండి వచ్చే నిధులు కూడా నిలిపివేసినట్లు మండల, గ్రామ రెవిన్యూ అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రత్యేక అధికారి జ్ఞానవేణికి వివరణ ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించిన ప్రత్యేక అధికారి ఇటువంటి అక్రమ కట్టడాలను నిర్మిస్తే సహించేది లేదని, ఇటువంటి అక్రమ నిర్మాణాలుకు తొలి దశలోనే అడ్డుకట్ట వేయాలని అధికారులను ఆదేశించారు. మరీ ముఖ్యంగా అక్రమ నిర్మాణాలను తొలగించాలని కూడా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఎవరైతే పట్టాలు పొంది నిర్మాణాలను చేపట్టకుండా వదిలేసారో, వాళ్లంతా కూడా వీలైనంత త్వరగా నిర్మాణాలను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

సింహాద్రి నాధునికి హారం విరాళం

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారికి విజయనగరం జెడ్పీ చైర్మన్, వైసీపీ భీమిలి ఇన్‌చార్జ్ మజ్జి శ్రీను(చిన్న శ్రీను) 400 గ్రాముల బంగారు హారం సమర్పించారు. ఆలయ మర్యాదల ప్రకారం డిప్యూటీ ఈఓ రాధ స్వామివారి ప్రత్యేక దర్శనం, వేద

ఆశీర్వచనం చేయించి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దర్శనానంతరం దాత విలేకరులతో మాట్లాడుతూ సింహాద్రి నాధునికి హారం సమర్పించటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మరళ వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట స్థానిక వైసీపీ నాయకులు, అభిమానులు ఉన్నారు.

అంగన్‌వాడీ సహాయకురాలి హఠాన్మరణం

విశాలాంధ్ర - కొమ్మాది: సాయిరాం కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సహాయకురాలిగా పనిచేస్తున్న యజ్ఞ స్వర్ణలత (28) ఆదివారం ఉదయం హఠాన్మరణం చెందారు. వివేకానంద నగర్‌లో నివసించే ఆమె, కిరాణా సామాగ్రి కొనేందుకు బయటకు వెళ్లిన సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. స్వర్ణలతకు భర్త రాజు, కుమారుడు భానుతేజ ఉన్నారు. సీఐటీయూ సభ్యురాలైన స్వర్ణలత మృతదేహాన్ని యూనియన్ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. అత్యంత పేద కుటుంబానికి చెందిన ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని వారు కోరారు. నివాళులర్పించిన వారిలో సీఐటీయూ జోన్ అధ్యక్షులు డి.అప్పలరాజు, నాయకులు జి.కిరణ్, అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్ట్ ప్రతినిధులు ఎస్.వి.శ్రీదేవి, ఆర్.దేవి, ఎస్.వరహాలమ్మ, సూపర్ వైజర్ లక్ష్మి, ఆశా యూనియన్ నాయకురాలు ధనలక్ష్మి తదితరులు ఉన్నారు.

ఇరుకు సందులో అదనపు భవనం

విశాలాంధ్ర-సింహాచలం: గ్రేటర్ విశాఖ 98వ వార్డ్ పరిధిలో అడవివరం కోపరేటివ్ బ్యాంక్ పక్క సందులో కనీసం ఐదు అడుగుల రోడ్డు కూడా ఉండదేమో ఆ ప్రాంతంలో అనధికారంగా అంతస్తులు నిర్మించటంపై స్థానికులు మండి పడుతున్నారు. కీడు ఎంచి మేలు ఎంచాలి అంటారు. ఆ ఇళ్ళ మధ్యలో జరగరాని అగ్ని ప్రమాదం జరిగితే దానికి కారణం ఎవరు? నేడు నాయకుల, అధికారుల ఒత్తిడితో పిల్లి కళ్ళు మూసుకుని పాలు తాగినట్లు అనధికార అనుమతులు ఇచ్చిన టౌన్ ప్లానింగ్ వారిది కాదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

పోలియో రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: పోలియో రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా నగరంలో 5 సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన 8వ జోన్ పెందుర్తి రాజచెరువు అంగనవాడి కేంద్రం, పాత పెందుర్తి జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో డిసెంబర్ 21 పోలియో ఆదివారం సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సంద ర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలని, పోలియో ఆదివారం సందర్భంగా 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలియో రహితాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా కృషి చేస్తున్నారని తెలిపారు. నేడు పోలియో చుక్కలు వేసేందుకు వీలుకాని చిన్నారులకు డిసెంబర్ 22, 23వ తేదీల్లో ఏ.ఎన్.ఎంలు ఇంటింటికి వచ్చి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. అలాగే పోలియో చుక్కలు వేయించుకునేందుకు వచ్చిన చిన్నా రుల తల్లిదండ్రులతో ఆప్యాయతగా పలకరించి పిల్లలకు పోలియో చుక్కలు వేయాలని మేయర్ తెలిపారు. నేడు నగరంలో ప్రతి అంగన్వాడి కేంద్రం వద్ద పాఠశాలల్లో, బస్టాండ్లో , రైల్వే స్టేషన్, రైతు బజార్లు లో పోలియో చుక్కలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రెసిడెంట్లు రాజేంద్రప్రసాద్, పీలా జితేంద్ర, డాక్టర్లు, శానిటరీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

భీమిలి: పోలియో రహిత భారతదేశమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన పోలియో చుక్కలు కార్యక్రమాన్ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు ప్రారంభించారు. భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం భీమిలి జోన్ 3వ డివిజన్ నేరెళ్లవలస కాలనీ, ఎగువపేట గ్రామంలో జరిగిన పల్స్

పోలియో కార్యక్రమంలో గంటా నూకరాజు పాల్గొని మాట్లాడారు. మానవజీవితంలో మనిషి యొక్క మనుగడను దెబ్బతీసే వైరస్‌లలో పోలియో ఒకటని అన్నారు. ఈ పోలియో 5 సంవత్సరాలలోపు పిల్లలపై ఎక్కువగా ప్రభావం చూపిస్తుందని అన్నారు. పోలియో నివారణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టడంతో అధికశాతం అరికట్టామని ఇంకా మీ అందరి సహకారంతో పూర్తిగా అరికట్టి పోలియో రహిత భారతదేశంగా మన దేశాన్ని చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వియ్యపు అప్పల నాయుడు, అల్లిపిల్లి సతీష్, రేగాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గాజువాక: ఉక్కు నగరంలోని ఆంధ్ర కేసరి కళా క్షేత్రంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. ఆదివారం ఉదయం చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను ఉక్కు గుర్తింపు యూనియన్

అధ్యక్షులు కె.ఎస్.ఎన్.రావు వేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 5 ఏళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తే ఎలాంటి అనారోగ్యానికి గురికారని అన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు తమ 5 ఏళ్ల పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కళా క్షేత్రం కార్యదర్శి టి.సత్యనారాయణ, ఏఐటీయూసీ నాయకులు ఎల్.ప్రసన్న కుమార్, జనార్ధన్, డా. సంజయ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పద్మనాభం: పద్మనాభం మండలంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కె.రాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత సమాజమే లక్ష్యంగా అందరం కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ప్రతి ఒక్కరికి రెండు చుక్కలు పోలియో మందు వేయించాలన్నారు. పోలియో రహిత సమాజం వల్ల దేశ అభివృద్ధి, దేశ ప్రగతి ఉన్నత స్థాయిలోకి వెళు తుందన్నారు. ఈ కార్యక్రమంలో తాలాడ పద్దు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

శరీర దృఢత్వానికి వ్యాయామ కేంద్రాలు పట్టుకొమ్మలు

విశాలాంధ్ర - తగరపువలస: మానవ జీవనశైలిలో వస్తున్న పెనుమార్పులకు వ్యాయామ కేంద్రాలు రక్షక కవచాలుగా మారుతున్నాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం సంస్థాగత ఎన్నికల పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. 63వ విశాఖ జిల్లా పవర్ లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ (పురుషులు, మహిళలు విభాగం) చాంపియన్ షిప్ - 2025 పోటీలు ముగింపు సందర్భంగా టీమ్ ఛాంపియన్ షిప్ విజయేంద్ర వ్యాయాయ మండలి వేలంపేట, విశాఖపట్నం, స్ట్రాంగ్ మెన్‌గా జి.వి.వి.సత్యన్నారాయణ, స్ట్రాంగ్ ఉమెన్‌గా కుమారి, మాదురి కైవసం చేసుకున్నారు. మనిషి తన ఆరోగ్యంపై శ్రద్ధ కంటే సంపాదనపై దృష్టి పెడుతున్నారని అన్నారు. కానీ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన యువతలో ఉత్తేజం వచ్చి మంచి మార్పులకు శ్రీకారం చుట్టే అవకాశం ఉందని అన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్రమాని మంగరాజు, వైసీపీ సీనియర్ నాయకులు కే.గురునాధరావు, అక్రమాని బుజ్జి, నమ్మి సూరిబాబు, స్పోర్ట్స్ ట్రైనర్ కమల్, పవర్ లిఫ్టింగ్ ఇండియా ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.ప్రభాకర్‌రావు, జనరల్ సెక్రటరీ పి.వి.సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - పెందుర్తి : మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆ పార్టీ జీవీఎంసీ 93వ వార్డు నాయకులు దాసరి సత్తిబాబు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరిగాయి. సత్తిబాబు తన కార్యాలయంలో కేకు కత్తిరించి అభిమానులకు, స్థానికులకు పంపిణీ చేశారు. పేదలకు దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. ముందుగా స్వర్గీయ దాసరి రాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఆసుపత్రిలో పిల్లలకు పోలియో చుక్కలు వేసి పోలియో నిర్మూలన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వేపగుంటలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా

సత్తిబాబు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పేదల పాలిట పెన్నిధి అని ఆయన పాలనా కాలంలో చేపట్టిన కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. జగన్మోహన్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని స్థానిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ నాయకులు గోవింద్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వైజాగ్ పటం క్లబ్ ఆధ్వర్యంలో వనభోజన మహోత్సవం

విశాలాంధ్ర - కొమ్మాది: వైజాగ్ పటం క్లబ్ ఆధ్వర్యంలో వనభోజనం మహోత్సవం కార్యక్రమం విశాఖపట్నంలోని విస్పరింగ్ వాటర్స్ రిసార్ట్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ హాజరై కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం ప్రధాన జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.ఎస్.నాయుడు, అదనపు ప్రభుత్వ న్యాయవాది (ఏజీపి) కన్నూరు అప్పలనాయుడు, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పైల సన్నిబాబు, తదితర ప్రముఖులను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం వైజాగ్ పటం మేనేజ్‌మెంట్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కమిటీ అధ్యక్షులు వంకాయల తాతజి సన్యాసిరావు, ఉపాధ్యక్షులు నరవ రాంబాబు, కార్యదర్శి బి.రాజా పాత్రుడు, అడ్వైజర్లు భరత్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. ఈ వనభోజనం మహోత్సవంలో సుమారు 3000 మందికి పైగా సభ్యులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొనడం విశేషంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

సీఓఈఈటి హ్యాకథాన్ విజేతలు వీరే..

విజేతలకు పైలట్ ప్రాజెక్టులు కేటాయించిన విద్యుత్ సంస్థలు

విశాలాంధ్ర బ్యూరో- విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రంగ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన 'ఎలక్ట్రాన్ వైబ్ - హ్యాక్ ఏపీ హ్యాకథాన్' ఫలితాలను ఏపీఈపీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ ప్రకటించారు. సీఒఈఈటి, క్లీన్ క్లైమేట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం సాగర్‌నగర్‌లోని సీఒఈఈటి భవనంలో విద్యుత్ రంగ నిపుణుల సమక్షంలో ఈ హ్యాకథాన్‌ను ఏపీఈపీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్‌పీడీసీఎల్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో సంస్థలు వరుస స్థానాల్లో విజేతలుగా నిలిచాయి. ఈ సందర్భంగా ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండి శివశంకర్ లోతేటి, ఏపీట్రాన్స్‌కో జేఎండీ జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్, ఏపీఈపీడీసీఎల్ సీఎండి ఇమ్మడి పృథ్వీతేజ్ విజేతలకు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా సీఎండి ఇమ్మడి పృథ్వీతేజ్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలు, డేటా, ఏఐ ఆధారిత పరిష్కారాల అభివృద్ధికి వేదికగా హ్యాకథాన్‌లు నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు 2024 నుంచి హ్యాకథాన్‌లను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని విద్యుత్ రంగ సంస్థలన్నిటిని ఏకం చేసి, సీఒఈఈటి విశాఖపట్నం వేదికగా ఈ హ్యాకథాన్‌లను నిర్వహిస్తున్నామని చెప్పారు. హ్యాకథాన్‌ల ద్వారా సంస్థల మధ్య పోటీ భావనతోపాటు సృజనాత్మక ఆవిష్కరణలను ప్రోత్సహించి, స్టార్టప్ సంస్థలను బలోపేతం చేయడంతో పాటు వారికి విద్యుత్ సంస్థలలో పైలట్ ప్రాజెక్టులను కేటాయించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని తెలిపారు. గత సంవత్సరం నిర్వహించిన విజేతలకు ఇప్పటికే ఏపీఈపీడీసీఎల్‌లో ప్రాజెక్టులు కేటాయించామని సీఎండి తెలిపారు. ఈ ఏడాది హ్యాకథాన్ విజేతలైన సంస్థకు - ఏపీట్రాన్స్‌కో, ఏపీఎస్‌పీడీసీఎల్ సంస్థకు - ఏపీఈపీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ సంస్థకు - ఏపీసీపీడీసీఎల్ సంస్థకు - ఏపీఈపీడీసీఎల్ సంస్థకు - ఏపీట్రాన్స్‌కోలో పైలట్ ప్రాజెక్టులను కేటాయించనున్నట్లు తెలిపారు. స్టార్టప్ సంస్థలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో '2025' కోసం అక్టోబర్‌లో దరఖాస్తులు ఆహ్వానించగా 45 ఆసక్తిగల స్టార్టప్ సంస్థలు పాల్గొన్నాయి. రాష్ట్ర విద్యుత్ పంపిణీ వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లకు స్మార్ట్, డేటా ఆధారిత ఆధునిక సాంకేతిక పరిష్కారాలను కనుగొనే లక్ష్యంతో నిర్వహించిన ఈ హ్యాకథాన్‌లో తుదిజాబితాకు ఎంపికైన 9 స్టార్టప్ సంస్థలు తమ పరిష్కారాలను విద్యుత్ రంగ నేతలు, నిపుణుల జ్యూరీ సమక్షంలో ప్రదర్శించాయి. విద్యుత్ రంగానికి అవసరమైన ఆవిష్కరణాత్మక సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్న స్టార్టప్ సంస్థలు ఈ హ్యాకథాన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నాయని సీఎండి పృథ్వీతేజ్ తెలిపారు.

ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం

విశాలాంధ్ర - గాజువాక: అగనంపూడి దివ్య జ్యోతి భవనములో ప్రపంచ ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మురళి నగర్ ఇన్‌చార్జ్ పీకే విద్య మాట్లాడుతూ ధ్యానం అన్ని సమస్యలకు సమగ్ర ఆరోగ్య పరిష్కారానికి మూలం అన్నారు. ఈ వర్తమాన సమయంలో దినచరిగా అందరూ ఆచరించాలని కోరారు దానికి సంబంధించిన శిక్షణ ఇవ్వడం జరిగినదన్నారు.

ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య వైద్య వ్యాపారం ఉద్యోగరీత్యా తీవ్రమైన ఒత్తిడితో ప్రజా జీవనాన్ని గడుపుతున్నారన్నారు. యోగ, ధ్యానం అమలపరచడంలో ప్రపంచానికే ఆదర్శంగా మన భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అద్భుతమైన కృషి చేస్తున్నారని అన్నారు. దివ్యజ్యోతి భవనం ఇన్‌చార్జ్ బికే రామకోటి సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శాంతి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ బోండా అప్పారావు, గాజువాక నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి కనక భవాని, విశాఖ జిల్లా లైన్స్ క్లబ్ చైర్ పర్సన్ కడిమి హనుమంతరావు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కేజే నాయుడు, కె.వరప్రసాద్, రాము పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర - కొమ్మాది: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత అన్నారు. మధురవాడ జోన్ పరిధిలోని స్వతంత్ర నగర్ కాలనీలో జీవిఎంసి పారిశుద్ధ్య విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మొల్లి హేమలత

మాట్లాడుతూ, మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా తమ ఇళ్ల ఆవరణల్లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని, చెత్తను తడి-పొడిగా వేరు చేసి పారవేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్ తరాలకు మంచి జీవన ప్రమాణాలు అందించగలమని ఆమె స్పష్టం చేశారు.అనంతరం స్థానిక మహిళలతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంపై ప్రమాణం చేయించి ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయ కార్యదర్శులు, డ్వాక్రా మహిళలు, స్థానిక నాయకులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసాధారణ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్

- ఏయు మాజీ రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావు
- నేడు శ్రీనివాస రామానుజన్ 125వ జయంతి



విశాలాంధ్ర - విశాఖ సిటీ: అసాధారణ గణిత మేధావి "శ్రీనివాస రామానుజన్" అని ఆంధ్ర యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య వి. ఉమామహేశ్వరరావు అన్నారు. శ్రీనివాస రామానుజన్ 125వ జయంతి సందర్భంగా ఆయన ఆయన జీవిత విశేషాలను ఈ సందర్భంగా తెలియజేశారు. శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని డిసెంబర్ 22న ప్రతి సంవత్సరం జాతీయ గణిత దినోత్సవాన్ని దేశంలో జరుపుకుంటున్నామన్నారు. ప్రపంచ గణిత మేధావుల్లో ఒకరిగా నిలిచి ఆయన గణితంలో భారత దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పారని కొనియాడారు.

అసామాన్య మేధావి:

ఈ సుదీర్ఘ చరిత్రలో, శ్రీనివాస రామానుజన్ ఒక ప్రత్యేకమైన, అత్యున్నతమైన స్థానాన్ని ఆక్రమించాడని పేర్కొన్నారు. డిసెంబర్ 22, 1887న తమిళనాడులోని ఈరోడ్‌లో జన్మించిన రామానుజన్, తీవ్ర ఆర్థిక ఇబ్బందుల పరిస్థితుల నుండి ఉద్భవించి ఆధునిక గణిత శాస్త్రంలోని పెద్ద రంగాలను పునర్నిర్వచించాడన్నారు. ఎక్కువగా స్వీయ-బోధన పొందిన ఆయన సంఖ్యల పట్ల అసాధారణమైన అంతర్ దృష్టిని ప్రదర్శించారు, తరచుగా సాంప్రదాయ శిక్షణ కంటే అంతర్దృష్టి ద్వారా మార్గనిర్దేశం చేయబడిన అధికారిక రుజువులు లేకుండా ఫలితాలను సాధించారని కొనియాడారు. రామానుజన్ రచనలు గణిత విశ్లేషణ, సంఖ్య సిద్ధాంతం, అనంత శ్రేణులు, నిరంతర భిన్నాలను విస్తరించాయి. స్వల్ప జీవితకాలంలో, అతను స్వతంత్రంగా దాదాపు 3,900 సూత్రాలను అందించారని అన్నారు. ఆయన అతి చిన్న వయసులోనే, 1920లో 32 సంవత్సరాల వయసులో మరణించాడని తెలియజేశారు. రామానుజన్ ఆలోచనలు 21వ శతాబ్దం వరకు గణితం, సైద్ధాంతిక భౌతిక శాస్త్రాన్ని ప్రభావితం చేస్తూనే ఉన్నాయన్నారు. విభజన, విధులు, మాడ్యులర్ రూపాలు, అనంత శ్రేణిపై ఆయన చేసిన కృషి క్రిప్టోగ్రఫీ, స్ట్రింగ్ సిద్ధాంతం కంప్యూటర్ సైన్స్ వంటి విభిన్న రంగాలలో అనువర్తనాలను కనుగొన్నదని పేర్కొన్నారు.

స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రలో నేతలు

విశాలాంధ్ర - పద్మనాభం: పద్మనాభం మండలంలో మండల అధికారి కార్యాలయ ప్రాంగణంలో మండలంలోని పలువురు నేతలు, అధికారులు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల కార్యాలయ కాంప్లెక్స్‌లో పచ్చదనాన్ని పెంపొందించే దిశగా పలు మొక్కలను నాటడం జరిగింది. అనంతరం బాల్యవివాహాల విముక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించి

బాల్యవివాహాలు వాటి దుష్ప్రభావులపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో సందేశం ఇచ్చారు. బాల్యవివాహాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని మండల ప్రత్యేక అధికారి జ్ఞానవేణి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఓ శ్రీదేవి, ఎంపీపీ రాంబాబు, జడ్పీ వైస్ చైర్మన్ ఎస్.గిరిబాబు, మాజీ జడ్పిటిసి కే.దామోదర్‌రావు, వైసిపి మండలాధ్యక్షుడు కే.లక్ష్మణరావు, టిడిపి మండల అధ్యక్షుడు కే.రమణ, ఏవో మీనా కుమారి, ఇతర శాకల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

యోగా ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 58వ వార్డు అన్నపూర్ణనగర్‌లో పతంజలి యోగా సమితి, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పతంజలి యోగ్ పీఠ్ హరిద్వార్ ద్వారా ఆధారితం సహ యోగా ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు ఆదివారం పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాట్లాడుతూ యోగా కార్యక్రమాల ద్వారా మానసిక ప్రశాంతం చేకూరుతుందన్నారు. స్థానిక నాయకులు, యోగ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ వేదికగా భారత్, శ్రీలంక తొలి టి20

ఉల్లాసంగా ఉమెన్స్ క్రికెట్ మ్యాచ్

విశాలాంధ్ర - పీఎం పాలెం : వన్డే ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన భారత మహిళల జట్టు శ్రీలంకతో ఐదు మ్యాచ్‌లో టి20 సిరీస్‌లో భాగంగా

ఆదివారం విశాఖ పీఎం పాలెం క్రికెట్ స్టేడియంలో తొలి పోరు జరిగింది. వచ్చే ఏడాది జరిగే టి20 వరల్డ్ కప్‌కు సన్నాహకంగా ఈ సిరీస్‌ను భావిస్తున్నారు. హర్మనీత్, మంధాన, షఫాలీ వంటి స్టార్లతో పటిష్టంగా ఉన్న టీమిండియా, యువ క్రీడాకారిణులు కమలిని, వైష్ణవి శర్మ అరంగేట్రంపై ఆసక్తి నెలకొంది. చమరి ఆటపట్టు సారథ్యంలోని లంకను ఓడించి శుభారంభం చేయాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటలకు ఫ్లెడ్లైట్ల వెలుగుల మధ్య ప్రారంభమైంది.

కణమాంలో వైభవంగా క్రిస్మస్ సంబరాలు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం కణమాం గ్రామంలోని షాలోమ్ చర్చి ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు మిన్నంటాయి. చర్చి పాస్టర్ జి.ఎస్. ప్రశాంత్ కుమార్, సంఘ పెద్దల నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలకు మండలంలోని వివిధ గ్రామాల నుండి కులమతాలకు అతీతంగా సుమారు 1000 మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాస్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ లోక రక్షకుడైన యేసుక్రీస్తు జన్మదినం మానవాళికి శాంతి, సమాధానం మరియు ప్రేమానురాగాలను పంచుతుందని పేర్కొన్నారు. ముఖ్య వక్తగా విచ్చేసిన బ్రదర్ ఎల్విన్ బర్నబాస్ క్రీస్తు జన్మ ఉద్దేశ్యాన్ని వివరిస్తూ, తన జీవితంలో దేవుడు చేసిన మేళ్లను

సాక్ష్యంగా పంచుకున్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ గెయిల్ ఇండియా జనరల్ మేనేజర్ ఎల్.ఎస్. రావు చర్చి 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఆనందపురం సి.ఐ వాసు నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి, క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు చిన్నారులు ప్రదర్శించినలు బైబిల్ నాటికలు, నృత్యాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. విద్యుత్ దీపాల అలంకరణ, క్రిస్మస్ ట్రీ , క్రిస్మస్ తాత సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో వేములవలస పిఎసిఎస్ చైర్మన్ నాగరాజు, భీమిలి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర రాము, శొంఠ్యాం లెంక రాంబాబు, కణమాం ఎంపీటీసీ గొలగాని కృష్ణ, సర్పంచ్ ఆబోతు అప్పల రాము, పల్లా రమణ, ప్రముఖ నాయకులు పినిశెట్టి సింహాచలం నాయుడు, ఎర్ర అప్పలనాయుడు తదితర ముఖ్య నేతలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరీసోదరులు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - తగరపువలస: పార్టీలు లేవు- ప్రాంతాలు లేవు- కులమతాలు లేవు-అందరికీ పథకాలు అందాలనే అంకితభావంతో అందించిన పథకాలు దేశం గర్వపడేలా చేసిన గొప్ప నాయకుడు, ప్రజల మనసులు గెలుచుకునే శ్రామికుడు, మీకు నేనున్నానంటూ పేద ప్రజలకు అభయమిచ్చిన ఆపద్బాంధవుడు, మాట ఇస్తే మడమ తిప్పని కార్మికుడు, చెప్పాడంటే చేస్తాడు అనే నినాదంతో ముందుకు దూసుకుపోయిన యోధుడు, నిత్యం ప్రజల కోసం పోరాడే మనసున్న మారాజు మాజీ ముఖ్యమంత్రివర్యులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా భీమిలి జీవీఎంసీ 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నరసింగరావు ఆధ్వర్యంలో భీమిలి పెద్ద బజార్ పాత బస్టాండ్ వద్ద ఉన్నటువంటి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కటింగ్ చేసి తదుపరి భీమిలి గవర్నమెంట్ హాస్పటల్‌లో పేషెంట్లకు పండ్లు, రొట్టెలు డాక్టర్ ఫణి కుమార్ సమక్షంలో పంపిణీ చేయడం జరిగింది. జై జగన్ జై జై జగన్ మళ్లీ మీరే సీఎం కావాలంటూ నినాదాలతో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసుపల్లి కొండబాబు, పిన్నింటి ఎర్రయ్య రెడ్డి, కోండ్రు రామసూరప్పుడు, పాసి స్వర్ణలత, బాకి రమణారెడ్డి, చెల్లూరి గౌరినాయుడు, బూర నాగరాజు, బోని సంజీవరావు, బోని శ్రీను, వాడు మొదల జగ్గారావు,కుంకుపూడి ఎర్రి బాబు, గేదెల సత్యనారాయణ, పీతల శంకర్రావు,బుత్తల ప్రతాప్, బర్రి రాజు, ముక్కి అనిల్, నాగిరెడ్డి ప్రసాద్, నాగిరెడ్డి స్వామి, వాసుపల్లి జగదీష్, వాసుపల్లి మహేష్, వాసుపల్లి అశోక్,పుక్కళ్ళ నర్సింగరావు, తెడ్డు పోతురాజు, కుప్ప మహేష్, ఒనుము పండు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - పెందుర్తి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రూరల్ జిల్లా మాజీ అధ్యక్షుడు, పార్వతీపురం మన్యం జిల్లా పార్టీ పరిశీలకుడు శరగడం చిన అప్పలనాయుడు యువసేన ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పెందుర్తిలో ఘనంగా జరిగాయి. ఆదివారం ఉదయం జీవీఎంసీ 96 వార్డ్ పెందుర్తిలో కూడలిలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్, శరగడం చిన

అప్పల నాయుడు పాల్గొని డాక్టర్ వైస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జయరాం, జడ్పీటీసీ ఇప్పిలి దేవి కనకరాజు, గొరపల్లి సర్పంచ్, వైయస్సార్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గొర్రెపల్లి శీను, మాజీ ఎంపిటిసి నరసింహ, మాజీ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గొర్లె రామునాయుడు, మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దేవి సాంబ, జంగాల పాలెం మాజీ సర్పంచ్ దేవి సాంబ, 97 వార్డ్ అధ్యక్షులు మెంటు మహేష్, అప్పల నాయుడు, గౌరీ సేవా ఉపాధ్యక్షులు శరగడం అప్పారావు, కేబుల్ రాజు, వేగి శ్రీను, మీసాల విజయలక్ష్మి, శరగడం మహా లక్ష్మి నాయుడు, శరగడం రామకృష్ణ అధిక సంఖ్యలో వైయస్సార్ పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండు పోలియో చుక్కలతో పిల్లల భవిత భద్రం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: రెండు పల్స్ పోలియో చుక్కలతో పిల్లల్లో భవితను భద్రంగా చూడొచ్చని చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం అన్నారు. భారత ప్రభుత్వం,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆదివారం సున్నా నుండి 5 ఏళ్ళ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలను అందించే కార్యక్రమంలో భాగంగా కె.ఆర్.ఎం.కోలనీ రామాలయంలో చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ టీడీపీ నాయకుడు మొల్లి శంకర్, రామాలయ కమిటీ సభ్యులు జోగ ప్రసాద్, అంగన్వాడీ వర్కర్ ఆర్.సుబ్బలక్ష్మి, ఏ.ఎన్.ఎం. ఆర్.రమణమ్మ, ఆశా కార్యకర్తలు ఆర్.లక్ష్మీ కాంతం, కె.పద్మ పాల్గొన్నారు.



46వ వార్డులోని విశాఖ ఉత్తర నియోజవర్గం 46వ వార్డులోని ఉన్నటువంటి అన్ని అంగన్వాడి కేంద్రాల్లో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ హాజరై, 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు తన చేతుల మీదుగా పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నిండు జీవితానికి రెండు చుక్కలు" అనే నినాదంతో ప్రతి చిన్నారికి పోలియో టీకా తప్పనిసరిగా వేయించాలని పిలుపునిచ్చారు. ఒక్క చిన్నారి కూడా టీకా నుంచి మిగలకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. పోలియో రహిత విశాఖ సాధించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, బలిరెడ్డి గోవిందరాజు, కె.చిన్నా, ఎం.కృష్ణ, దూది నరసింగరావు, కే.లావణ్య, ఎన్.ఈశ్వరరావు, అప్పల రెడ్డి, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడి సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పియం పాలెం: జీవీఎంసీ 8వ వార్డులోని సాగర్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పల్స్ పోలియో శిబిరంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొని 5 ఏళ్ల లోపు

చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. 2014 నుంచి దేశంలో పోలియో జాడ లేనప్పటికీ.. ప్రతీ ఏడాది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారానే ఆ వ్యాధి ఆనవాళ్లు లేకుండా చేయగలమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, స్థానిక కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, చెట్టిపల్లి సన్యాసిరావు, శాఖారి శ్రీనివాస్, చెట్టిపల్లి గోపీ, సారిపల్లి శ్రీనివాస్, దొరబాబు, ఎ.రాంబాబు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దసపల్లా పార్క్ అభివృద్ధికి ఆదేశం

వార్డులో తుప్పలతో నిండిపోయిన దసపల్లా లే అవుట్ పార్క్‌లో తక్షణమే జంగిల్ క్లియరెన్స్ చేయాలని గంటా ఆదేశించారు. చుట్టూ అపార్ట్మెంట్లు ఉన్న ఈ ప్రాంతంలో పార్క్ అభివృద్ధికి కాలనీ అసోసియేషన్ ముందుకు రావాలని కోరారు. చుట్టుపక్కల పిల్లలు, పెద్దలు వినియోగానికి వీలుగా పార్క్‌లో ఆట వస్తువులు.. వాకింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. జోన్ 2 పరిధిలోని మెజారిటీ పార్క్‌లు ఇదే స్థితిలో ఉన్నాయని స్థానిక నాయకులు ఫిర్యాదు చేయగా, మొత్తం పార్క్‌లు, వాటి ప్రస్తుత పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని అధికారులకు చెప్పారు. అలాగే పార్క్ లోపల నుంచి పారుతున్న మురుగునీరు సమస్య పరిష్కారానికి డ్రెయిన్ ప్రతిపాదించాలన్నారు.

పెందుర్తి : ఐదేళ్ల వయసులో వేసిన రెండు పోలియో చుక్కలు పిల్లల బంగారు భవిష్యత్తుకు గొప్ప కానుకలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, నాయుడుతోట హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు యతిరాజుల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం పోలియో చుక్కలు దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ 94వ వార్డు బంటా కాలనీ, అప్పల నరసింహ కాలనీలో చిన్న పిల్లలకు ఆయన పోలియో చుక్కలు వేశారు. వైద్య సిబ్బందితో కలిసి ఆయా ప్రాంతాలలో పిల్లల ఇళ్లకు వెళ్లి పోలియోచుక్కులు వేసి వాటి ఆవశ్యకతను తల్లిదండ్రులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో పోలియో మహమ్మారిని పారద్రోలడానికి

సుదీర్ఘకాలంగా ప్రభుత్వాలు ప్రయత్నాలు సాగిస్తూ విజయం సాధించాయని వెల్లడించారు. దేశంలో దాదాపు పోలియో అంతరించిపోయిందని మళ్లీ ఎప్పటికీ కనిపించకుండా ఈ కార్యక్రమాన్ని ఇంకా కొనసాగిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తప్పకుండా ఐదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని నాగేశ్వరరావు సూచించారు.

ఆనందపురం: ఆనందపురం మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ షబీనా భాను తెలిపారు. మండలవ్యాప్తంగా మొత్తం 46 బృందాల ద్వారా వివిధ ప్రాంతాల్లో పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో 4,362 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయాల్సి ఉండగా పలుచోట్ల 2,939 మందికి, , బస్ స్టాప్‌లలో 299 మందికి, ఇటుక బట్టీల్లో, ఫ్లాట్ ఫారం లో 31 మందికి కలిపి మొత్తం 3,269 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి వెల్లడించారు. మొత్తంగా 75 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారిని డాక్టర్ ఉమావతి, ఎస్‌పీఎం టీం సభ్యురాలు డాక్టర్ శైలజ పాల్గొన్నారు. డాక్టర్ షబీనా భాను 19 కేంద్రాలను పరిశీలించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మిగిలిన పిల్లలకు 22,23 తేదీల లో ప్రతి ఇంటికి వైద్య సిబ్బంది వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించేలా సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

- జిల్లా వైఎస్ఆర్సిపి కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన పార్టీ శ్రేణులు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: జిల్లా వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. జిల్లా పార్టీఅధ్యక్షులు కెకె రాజు , రాజ్యసభ సభ్యులు గొల్ల బాబు రావు కేకే కటింగ్ చేసి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో పారదర్శక పాలనను అందించిన ఘనత వైఎస్ జగన్ కే దక్కుతుందని కొనియాడారు. గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు పాలనను చేరువ చేసారన్నారు. వాలంటీంటీర్ వ్యవస్థను నియమించి ఇంటింటికి సంక్షేమ పథకాలను అందించారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఉరుకుటి రామ చంద్ర రావు (చందు) హోరి నిర్వహణ లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కెకె రాజు , అనుబంధ విభాగ అధ్యక్షులు ఉరుకుటి రామ చంద్ర రావు (చందు) , జగదీష్ రెడ్డి , బొండా ఉమామహేశ్వరరావు , అనుబంధ విభాగ నాయుకులు చొక్కర శేకర్ , నికిల్ , భరత్ , ఎక్కువ మంది యువత రక్తదాన చేశారు. కార్యక్రమంలో సమన్వయకర్తలు

మళ్ళ విజయ ప్రసాద్ , వాసుపల్లి గణేష్ కుమార్ , తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి , మొల్లి అప్పారావు , శాసన మండలి సభ్యులు రవింద్ర బాబు , వరుదు కళ్యాణి, మాజీ శాసన సభ్యులు తిప్పల నాగి రెడ్డి , తైనాల విజయకుమార్ , చింతలపూడి వెంకటరామయ్య , డిప్యూటీ మేయర్ కట్టామురి సతీష్ , సి.ఇ.సి సభ్యులు కోలా గురువులు , ఎస్.ఇ.సి సభ్యులు రొంగాలి జగ్గనాదం, బాణాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌పై పివిఎన్ మాధవ్ బహిరంగ చర్చకు సిద్ధమేనా...?

విశాలాంధ్ర - విశాఖ సిటీ : విశాఖపట్నంలో వాజ్ పేయి విగ్రహావిష్కరణ సందరరేగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎస్ మాధవ్ విశాఖ స్టీల్ ప్లాంట్‌పై ఆవేశంతో ఊగిపోతూ చేసిన వ్యాఖ్యలను సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నట్టు నేతలు తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై మీడియా సమక్షంలో బహిరంగంగా చర్చించడానికి సిఐటియు సిద్ధంగా ఉందని సవాల్ చేస్తుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను పూర్తిగా ధ్వంసం చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని, దీనిలో భాగంగా రూ. 11,440కోట్లు ప్యాకేజీ ఇచ్చామని, 3వ బ్లాస్ట్ ఫర్నేస్ తిరిగి ఉత్పత్తి ప్రారంభించామని తద్వారా విశాఖ స్టీల్ ప్లాంట్‌ని ప్రైవేటీకరణ ఆపినట్లు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని సిఐటీయు వ్యతిరేకిస్తుందన్నారు. ప్రైవేటీకరణ చేయడం లేదని చెప్పడానికి చేస్తున్న ప్రచారం మాత్రమే. 2025 3వ బ్లాస్ట్ ఫర్నేస్ ఉత్పత్తి ప్రారంభించిన తర్వాత సుమారు 1000 కోట్లు నష్టాల్లోకి నెట్టిందని, విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటీకరణ చేయడమే కాకుండా యంత్రాలు మరమ్మత్తులు చేయకుండా ప్రమాదాలు తీవ్రంగా పెంచిందన్నారు. 10 వేల మంది పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులను తొలగించిందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ని పూర్తిగా ధ్వంసం చేయడానికి చేసిన కుట్రలో భాగమేనని, ప్యాకేజీ కేవలం అప్పులు తీర్చి దానికి ప్రైవేట్ కొనుగోలు చేసే కంపెనీకి చవకగా ఈ ప్యాకేజీ ప్రకటించారన్నారు. ఈ ప్యాకేజీలోని డబ్బులు ముడిసరుకు కొనుగోలుకు కానీ, యంత్రాలు మరమ్మత్తులకు కానీ, కార్మికుల జీతాలకు కానీ ఉపయోగించలేదన్నారు. ప్యాకేజీ పేరుతో ప్రజలను మోసం చేయడమే బిజెపి లక్ష్యం అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఏకైక సమస్య సొంత గనులు కేంద్ర ప్రభుత్వం

సమకూర్చకపోవడమే కానీ ఇప్పటికీ పుట్టని బిడ్డ అయిన ఆర్సిలార్ మిట్టల్ కంపెనీకి సొంత గనులు ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తహతహలా డుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్సిలార్ మిట్టల్ కంపెనీకి కట్టబెట్టడానికి ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ సహా దేశంలోని అన్ని ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటీకరించడం చేస్తుందన్నారు. పివిఎన్ మాధవ్ విశాఖ స్టీల్ ప్లాంట్ ని కాపాడుతున్నామని ప్రకటించడం మోసపూరితం. ఇప్పటికైనా బిజెపి నాయకులు వాస్తవాలు మాట్లాడాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్ పాల్గొన్నారు.

పల్స్ పోలియో విజయవంతం

విశాలాంధ్ర - పెదగంట్యాడ: పెదగంట్యాడలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని 75వ వార్డ్ కార్పొరేటర్ పులి లక్ష్మీ భాయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసి, వారిని పోలియో వ్యాధి నుంచి రక్షించడానికి భారత ప్రభుత్వం

చేపట్టిన ఒక ముఖ్యమైన కార్యక్రమం అన్నారు. దేశవ్యాప్తంగా సామూహిక రోగనిరోధకతను సాధించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. “దో బూండ్ జిందగీ కి” (జీవితంలో రెండు చుక్కలు) నినాదంతో విజయవంతమైందని, పోలియోను నిర్మూలించడంలో కీలక పాత్ర పోషించింది, ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేసింది అన్నారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా పిల్లలందరికీ టీకాలు వేయడం ద్వారా సామూహిక రోగనిరోధక శక్తిని పెంచిందన్నారు. పోలియో టీకా ప్రచారాలు ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలను, కోల్డ్ చైన్ మౌలిక సదుపాయాలను, సమాజ భాగస్వామ్యాన్ని మెరుగుపరిచాయన్నారు. ఈ కార్యక్రమం భారతదేశంలో పోలియోను నిర్మూలించడంలో కీలక పాత్ర పోషించిందని, పోలియో వ్యాధి లక్షణాలు జ్వరం, అలసట, తలనొప్పి, వాంతులు, మెడ పట్టేయడం, కాళ్ళలో నొప్పి వంటివి ప్రాథమిక లక్షణాలు అన్నారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమం భారతదేశ ఆరోగ్య చరిత్రలో ఒక ముఖ్యమైన అధ్యాయం అన్నారు. ఇది లక్షలాది మంది పిల్లలను పోలియో బారి నుండి రక్షించడమే కాకుండా, ఇతర ఆరోగ్య కార్యక్రమాలకు ఒక నమూనాగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమం యొక్క విజయం ప్రభుత్వ, ఆరోగ్య కార్యకర్తలు, ప్రజల సమిష్టి కృషికి నిదర్శనమన్నారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి బావి భారత పౌరులు కాపాడాలని అన్నారు.

ఘనంగా అటల్ మోడీ సుపరిపాలన యాత్ర

విశాలాంధ్ర - పద్మనాభం: భీమిలి నియోజకవర్గంలో అటల్ - మోడీ సుపరిపాలన యాత్ర ఘనంగా నిర్వహించారు. భారతదేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ పిలుపు

మేరకు అటల్ - మోడీ యాత్రలో భాగంగా విశాఖపట్నం జిల్లా, భీమిలి నియోజకవర్గం, తగరపువలస నుంచి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జీరు కైలాస్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు సీరపు రామలక్ష్మి, ఆనందపురం మండల బిజెపి అధ్యక్షురాలు పిల్లా విజయ, పద్మనాభం మండల బిజెపి అధ్యక్షురాలు తమటపు నాగమణి ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు శనివారం తగరపువలస నుంచి విశాఖపట్నం బీచ్ రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. విశాఖపట్నం బీచ్ రోడ్‌లో ఉన్న పార్క్ హోటల్ సమీపములో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణకు విచ్చేయుచున్న ఏపీ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్‌కి స్వాగతం పలికేందుకు భీమిలి నియోజకవర్గం నుంచి సుమారు 500 మంది బిజెపి కార్యకర్తలు రాలిగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా కమిటీ బిజెపి ఉపాధ్యక్షులు ఆనందపురం జంక్షన్లో మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలో భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీని ప్రతీ మండలంలో బలోపేతం చేసి పార్టీ అభివృద్ధికి ఒక ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీజేపీ కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు, తగరపువలస, భీమిలి బిజెపి మండల అధ్యక్షులు, పద్మనాభం బిజెపి ఉపాధ్యక్షులు మత్స సోమేశ్వరరావు, ఆనందపురం మండల బిజెపి ఉపాధ్యక్షులు పిల్ల సూర్యనారాయణ, విశాఖపట్నం జిల్లా కిషన్ మోర్చా మాజీ అధ్యక్షులు పి.వి.ప్రసాదరావు పట్నాయక్, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామ నాయుడు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి డిపి రాజు, ఇతర బిజెపి పదాధికారులు, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.